DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 31-03-2026

## అశ్వారావుపేటకు కొడంగల్ రైతుల అధ్యయన యాత్ర!

- సీఎం రేవంత్ రెడ్డి విజన్‌లో భాగంగా ఆయిల్ పామ్‌కు ప్రోత్సాహం
- మంత్రి తుమ్మల ఆదేశాలతో అవగాహన యాత్ర



రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, భారీ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆకాంక్షలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

7



# మావోయిస్టులకు అన్నం పెట్టిన పోలీసులు...

## చత్తీష్ గడ్ అడవుల్లో అరుదైన ఘటన...

- దండకారణ్యంలో ఆశ్చర్యకర సంఘటన...
- అన్నలు – పోలీసులు ఒకేచోట కలిసిన దృశ్యం..
- కగార్ చివరి రోజున మానవత్వం చాటిన ఎస్సై..
- కాలినడకన అలసిపోయిన మావోయిస్టులు..
- ఆకలితో ఉన్న వారికి భోజనం అందించిన పోలీసులు..
- వైరీవర్గాల మధ్య అనూహ్య పరిణామం..
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఘటన..
- దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంఘటన..

2

ఏటూరునాగారం క్రైమ్,మార్చి 30 (డీడీ9 వార్త):

చత్తీష్ గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా దండకారణ్య అడవుల్లో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా ఒకరినొకరు శత్రువులుగా చూసుకునే పోలీసులు, మావోయిస్టులు ఈసారి మాత్రం మానవత్వాన్ని చాటుతూ ఒకేచోట కలిసి భోజనం చేసిన ఘటన సంచలనంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లొంగుబాటు పిలుపు నేపథ్యంలో, దండకారణ్యంలో పనిచేస్తున్న మావోయిస్టు అగ్రనేత ఇడ్మాల్ అలియాస్ సురేష్ తన అనుచరులతో కలిసి జనజీవనంలోకి చేరేందుకు అడవుల నుంచి బయటకు వస్తున్నట్లు సమాచారం.



5

## పర్ణశాలలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి తెప్పోత్సవ కార్యక్రమం

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరిపించారు. అనంతరం స్వామివారికి తిరువీధి సేవ అనంతరం చోరోత్సవం కార్యక్రమం జరిపించారు. ఇట్టి కార్యక్రమాలకు ముందుగా ఇట్టి ఉత్సవాలు యొక్క విశిష్టతను పండితులు భక్తులకు వివరించి ఉత్సవములు ప్రారంభించినారు.

## ఏజెన్సీ గర్భిణులకు వరం

### భద్రాద్రి వైద్యరంగంలో నూతన రికార్డు

- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి టిఫా స్కాన్ సేవలు
- రాష్ట్రంలోనే సరికొత్త మైలురాయిని అధిగమించిన జిల్లా
- అశ్వారావుపేట, చర్లలోనూ రేడియాలజిస్టుల నియామకం
- దూరప్రాంతాలకు వెళ్లే అవస్థలు తప్పనున్న గిరిజన మహిళలకు ఊరట

భద్రాద్రి కొత్తగూడెం, (డిడి9 వార్త)

6



ఈ క్రమంలో వారు చాలా దూరం కాలినడకన ప్రయాణిస్తూ అలసిపోయి, ఆకలితో అలమటిస్తున్న పరిస్థితి ఏర్పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ వైద్యరంగం మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.



## మావోయిస్టులకు

# అన్నం పెట్టిన పోలీసులు...

## చత్తీష్ గడ్ అడవుల్లో అరుదైన ఘటన...

- దండకారణ్యంలో ఆశ్చర్యకర సంఘటన...
- అన్నలు – పోలీసులు ఒకేచోట కలిసిన దృశ్యం..
- కగార్ చివరి రోజున మానవత్వం చాటిన ఎస్సై..
- కాలినడకన అలసిపోయిన మావోయిస్టులు..
- ఆకలితో ఉన్న వారికి భోజనం అందించిన పోలీసులు..
- వైరీవర్గాల మధ్య అనూహ్య పరిణామం..
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఘటన..
- దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంఘటన..

**చత్తీష్ గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా దండకారణ్య అడవుల్లో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా ఒకరినొకరు శత్రువులుగా చూసుకునే పోలీసులు, మావోయిస్టులు ఈసారి మాత్రం మానవత్వాన్ని చాటుతూ ఒకేచోట కలిసి భోజనం చేసిన ఘటన సంచలనంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లొంగుబాటు పిలుపు నేపథ్యంలో, దండకారణ్యంలో పనిచేస్తున్న మావోయిస్టు అగ్రనేత ఇడ్మాల్ అలియాస్ సురేష్ తన అనుచరులతో కలిసి జనజీవనంలోకి చేరేందుకు అడవుల నుంచి బయటకు వస్తున్నట్లు సమాచారం.**

**ఏటూరునాగారం క్రైమ్,మార్చి 30 (డీడీ9 వార్త):**

ఈ విషయాన్ని గుర్తించిన కాంకేర్ జిల్లా పోలీసులు, ముఖ్యంగా ఎస్సై ఆధ్వర్యంలో, మావోయిస్టులకు ఆహారం అందించి వారి ఆకలిని తీర్చారు. సాధారణంగా ఎదురెదురుగా నిలబడే ఈ రెండు వర్గాలు ఇలా ఒకేచోట కలిసి భోజనం చేయడం చూసిన వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన కేవలం చత్తీష్ గడ్‌లోనే కాకుండా తెలంగాణలో కూడా చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో ఈ సంఘటన వైరల్ అవుతూ, పోలీసుల మానవత్వాన్ని ప్రశంసిస్తూ పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, కేంద్రం విధించిన గడువు ముగిసే సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో, ఇంకా మిగిలిన మావోయిస్టులు కూడా లొంగుబాటు మార్గాన్ని ఎంచుకునే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. దండకారణ్యంలో జరిగిన ఈ సంఘటన, హింసకు బదులు మానవత్వం గెలుస్తుందని మరోసారి నిరూపించింది.










# సామాజిక సేవలో రారాజు

- రిటైర్డ్ టీచర్ కుమారుడి దాతృత్వం
- వృద్ధులకు, అనాధకులకు చేయూత
- కరోనా కష్టకాలంలో సరుకుల పంపిణీ
- బట్టు రాజుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సేవలు
- నిరుపేదలకు వైద్య సహాయం





**డీ డీ 9 వార్త, ములుగు :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ అంబటి జగన్నాథ రాజు కుమారుడు అంబటి రమణాకర్ రాజు సామాజిక సేవలో రారాజుగా వెలుగొందుతున్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్ వరకు చదివిన రాజుకు చిన్నతనం నుండే సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అంటే ఎంతో ఆసక్తి. ఉన్న ఊరు కన్న తల్లిని మరువద్దని నానుడితో రమణాకర్ రాజు లక్ష్మీదేవి పేట గ్రామంలో సైతం సేవా రంగంలో దూసుకుపోతున్నారు.

**వృద్ధులకు, అనాధలకు,పేద విద్యార్థులకు చేయూత**

తండ్రి జగన్నాథ రాజు ములుగు, వెంకటాపూర్, రేగొండ ప్రాంతాలలో ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దగా, తనయుడు పేద విద్యార్థులకు, క్రీడాకారులకు చేయూతనందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. నిరుపేద వృద్ధులకు అనాధ పిల్లలకు అన్నదానం, వస్త్ర దానం, విద్యా దానం చేస్తూ పలువురి ఆశీస్సులు పొందుతున్నారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతుగా ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నారు.

**కరోనా కష్టకాలంలో సరుకుల పంపిణీ**

కరోనా కష్టకాలంలో రమణాకర్ రాజు నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మాస్కుల, సానిటైజర్లు పంపిణీ, మెడికల్ కిట్ల పంపిణీ చేసి ఎంతో మందిని ఆదుకున్నారు. అప్పటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా సరుకులు పంపిణీ చేసి, ప్రజల మన్ననలు పొందారు.

**లక్ష్మీదేవి పేటలో క్రీడా కారులకు ప్రోత్సాహం**

లక్ష్మీదేవి పేట గ్రామంలో క్రీడాకారులు అధిక మొత్తంలో ఉండడంతో వారిని రమణాకర్ రాజు ప్రోత్సహిస్తున్నారు. కబడ్డీ క్రీడల పోటీల నిర్వహణలో తన వంతుగా ఆర్థిక సహాయం అందించి క్రీడల పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటున్నారు. యువజన సంఘాలు నిర్వహించే క్రీడా పోటీలకు తన సొంత ఖర్చులతో బహుమతులు అందజేస్తున్నారు.

**గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక పెంచే దిశగా**

తాను పుట్టి పెరిగిన వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలోని ప్రజల్లో ఆధ్యాత్మికత పెంచే దిశగా రమణ కర్రాజు కృషి చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా వినాయక విగ్రహాలను త్రివేణి సంగమం కాళేశ్వరంలో నిమజ్జనం చేయడం విశేషం. అలాగే దుర్గ మాత ప్రతిష్టాపన ఉత్సవాల్లో కూడా తన వంతు సహకారం అందిస్తున్నారు.

**పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల కు**

తన నాన్న పనిచేసి రిటైర్ అయిన లక్ష్మీదేవి పేట పాఠశాల అభివృద్ధికి రమణాకర్ రాజు తన వంతు సహకారం అందిస్తున్నారు. పాఠశాల ఆవరణలో మొరం పోయించడంతోపాటు, తన తండ్రి స్మారకార్థం పాఠశాలలో విద్యార్థులకు గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నారు.

# లక్ష్మీదేవి పేటలో రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

**ములుగు, మార్చి 30, :**
వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ తండ నగేష్ అధికారులను కోరారు. గత కొన్ని నెలల క్రితం పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని ఆయన ఆరోపించారు. సంపూర్తి రోడ్డు పనుల కారణంగా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన చెందారు. సంబంధిత



అధికారులు వెంటనే స్పందించి అసంపూర్తి రోడ్డు పనులను పూర్తి చేయించాలని ఆయన కోరారు.



# విశిష్ట సేవలకు జాతీయ పురస్కారం

- జాతీయ ఉగాది పురస్కారం గ్రహీత కంది రవీందర్ రెడ్డి.

**డిడి9వార్త / రామగుండం మార్చి 31:**
1990వ విద్యా సంవత్సరంలో గీతాంజలి హై స్కూల్ ను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తు భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం బెస్ట్ టీచర్ అవార్డును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీద పొందడమే కాకుండా పెద్దపెల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.అంతే కాకుండా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందుతున్న కంది రవీందర్ రెడ్డి సేవలకు గుర్తింపుగా తారా ఆర్ట్స్ అకాడమీ వారు జాతీయ ఉగాది పురస్కారం అవార్డును మేయర్ మహంకాళి స్వామి , నిర్వాహకులు సంకే రాజేష్ చేతుల మీదుగా ప్రధానం చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన అంతర్గాం ఎంపీడీవో సూపరిండెంట్ కరుణాకర్ కు ఘన సన్మానం

- సన్మానం చేసిన- తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘ నాయకులు.




**డిడి9వార్త / పెద్దపల్లి మార్చి 31:**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంతర్గాం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీ మామిడాల గోదావరి కరుణాకర్ దంపతులకికి 38 సంవత్సరాల సేవ తర్వాత ఈ నెల 31న పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడీవో జీ.తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కే.నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జిల్లా ఎంపీడీఓలా అధ్యక్షులు దివ్యదర్శన్ రావు, జిల్లా యంపీఓలా అధ్యక్షులు అనిల్ రెడ్డి, జిల్లాస్థాయి, మండల అధికారులు, అంతర్గాం మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొని, కండువాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలను కొనియాడుతూ, వారి విశ్రాంత జీవితం ఆరోగ్యకరంగా సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుడిక్యాల హరీష్ లు వారి సంఘ కార్యకలాపాలలో కరుణాకర్ సేవలను కొనియాడి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా బహూకరిస్తూ, మిఠాయి తినిపించి,చేనేత కండువాకప్పి గోదావరికరుణాకర్ దంపతులను ఘనంగా సన్మానించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి, కొక్కెర రమేష్, మెరుగు పోచం, గుంట బాపు, వాస్తవం రిపోర్టర్ కుమార్ కందుగుల, సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శాసనసభ ఘటనపై ఆగ్రహం

**జనగామ మార్చి30(డిడి 9వార్త ) బ్యూరో**
శాసనసభలో కడియం శ్రీహరి పట్ల పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన అభ్యంతరకర తీరుకు నిరసనగా సోమవారం మధ్యాహ్నం రఘునాథపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నుండి కూడా ఆయనను తొలగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోళ్ల రవి, నాయకులు గాదే మహేందర్ రెడ్డి, మాసంపల్లి లింగాజీ, గోరిగే రవి,నామాల బుచ్చయ్య, పోకల శివకుమార్, ఆరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్ పాల్గొన్నారు. గ్రామాల సర్పంచులు బొమ్మ వీరస్వామి, వల్లాల అశోక్, ఈర్య నాయక్, దేగల రాజశేఖర్, తదితరులు హాజరయ్యారు.



# రఘునాథపల్లిలో బీజేపీ ప్రశిక్షణ మహాభియాన్2026 సన్నాహక సమావేశం

**జనగామ మార్చి 30(డిడి 9 వార్త ) బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని రఘునాథపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్2026 సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) హాజరై పార్టీ బలోపేతానికి కేడర్ శిక్షణ కార్యక్రమాలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మహాభియాన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్పగూరి ప్రభాకర్, మర్కాల వెంకటరెడ్డి, వల్లాల ఉపేందర్, వల్లపు తిరుమల్ ప్రసాద్, మల్కపురం శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్, మండల ఉపాధ్యక్షులు నీలారపు వనేష్, బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతలకు అభినందనలు

- **ములుగు జిల్లా అధ్యక్షులు కొండ్లె కృష్ణమూర్తి**

**డీ డీ 9 వార్త, ములుగు :**

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తెలంగాణ అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నాడు హన్మకొండ సాయిబాబా గుడిలో ఘనంగ ఉగాది వేడుకలు జరిగాయి.ముఖ్య అతిథులుగా ములుగు, వరంగల్ జిల్లాల విద్యాశాఖాధి కారులు హాజరయ్యారు.గత పదిహేను సంవత్సరముల నుండి భాషా సేవే లక్ష్యంగా ఎంచుకొని తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు జరుపుచు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తు అవార్డులు ప్రధానం చేస్తున్నారు. ఈ సంవత్సరం ఉపాధ్యాయ అవార్డులతో పాటు, విద్యార్థులకు రాష్ట్ర స్థాయి వ్యాసరచన రచన పోటీలు నిర్వహించి ఇదే వేదిక మీద వివిధ జిల్లాల నుండి ఎంపికైన విద్యార్థులను కూడా సన్మానించి నగదు బహుమతి తో ఘనంగా సన్మానించనైనది. ములుగు జిల్లా నుండి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి. సి. ఇ. బి. సెక్రట్రి ములుగు.ఇనిగాల సూర్యనారాయణ, తెలుగు విభాగం నుండి యం.డి.హమీద్, హిందీ విభాగం నుండి నసీం అథర్, ఆంగ్ల విభాగం నుండి నాగ ఝాన్సీ లకు ములుగు జిల్లా విద్యాశాఖాధి కారి ఎ. సిద్ధార్థరెడ్డి గారి చేతుల మీదుగా అవార్డులు అందజేయడం జరిగింది. అలాగే రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులు శ్రీమంతుల నిత్య లక్ష్మీదేవి పేట, బల్ల గ్రీష్మ నల్లగుంట, పి. మీనాక్షి తిమ్మంపేట విద్యార్థులను ఘనంగా సన్మానించ నైనది. స్వాగత నృత్యంగా భరత నాట్యం చేసిన మారెపల్లి వర్షిణి లక్ష్మీదేవి పేట విద్యార్థినిని పలువురు ప్రశంసలతో అభినందించి సన్మానించారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న కొండ్లె కృష్ణమూర్తిని సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్, గౌరవాధ్యక్షులు, ఎ. యం. ఒ. శ్యాంసుందర్ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారు హాజీ నూరాని మరియు వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరయ్యారు.. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవిపేట నుండి బహుమతులు అందుకొన్న శ్రీమంతుల నిత్య, మారెపల్లి వర్షిణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ మరియు ఉపాధ్యాయబృంధం ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.



# ఎస్సీ బాలికల వసతి గృహం కొత్త భవనం ప్రారంభానికి సిద్ధం

- **రూ.2.14 కోట్లతో నిర్మాణం,160 మంది విద్యార్థినులకు లబ్ధి:మేయర్ మహంకాళి స్వామి.**

**డీడీ9 వార్త/ రామగుండం మార్చి 31:**

ఎస్సీ బాలికల వసతి గృహం నూతన భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. ఎన్టిపిసి సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.2.14 కోట్ల వ్యయంతో పాత మునిసిపల్ కార్యాలయం పక్కన నిర్మించిన ఈ భవనాన్ని సోమవారం మేయర్ ఎన్టిపిసి, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.



ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... భవనం పూర్తయిన నేపథ్యంలో విద్యార్థినులకు అవసరమైన మంచాలు, పరుపులు, ఫర్నిచర్ తదితర సౌకర్యాలతో పాటు తాగునీటి కోసం వాటర్ ప్యూరిఫికేషన్ యంత్రం కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించి, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

ఈ వసతి గృహం ప్రారంభంతో సుమారు 160 మంది ఎస్సీ విద్యార్థినులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఎన్టిపిసి హెచ్ఆర్ మేనేజర్లు విజయ్ కుమార్ షిక్దర్, యుగంధర్ రావు, కార్తీక్, నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 33 ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి30):::**

ప్రజావాణికి (33) ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన అందాయి. ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతి పత్రాలు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డితో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు



మరింత శ్రద్ద కనబరచాలని, వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు విని దరఖాస్తులు స్వీకరించే విధంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలిచేలా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని తెలిపారు.ఫిర్యాదులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. రెవెన్యూ శాఖ08,ఇతర శాఖలు 25, మొత్తం 33 దరఖస్తులు అందాయి.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల పరిరక్షణ కోసం తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**అశ్వరావుపేట:మార్చి 30(డిడి 9 వార్త)**

ములకలపల్లి: పోడు భూముల పరిరక్షణ కోసం 2021 సంత్సరాములో మండల తాహశీల్ధార్ కార్యాలయం ముందు ధర్నా నిమిత్తం అఖిల పక్ష నాయకుల పై పెట్టిన కేసు ను సోమవారం కొత్తగూడెం కోర్టు లో కొట్టి వేశారు. మండలంలోని ఆదివాసీలు సాగు చేసుస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వేలాది మంది గిరిజనులతో ర్యాలీ ప్రదర్శన ధర్నా నిర్వహించిన



అఖిలపక్షం నాయకుల పై ఆనాటి ప్రభుత్వం 21 మంది నాయకుల పై కేసు పెట్టేరు. ఆ రోజు నుంచి కోర్టు లో నిరంతరం వాయిదాలకు హాజరైవ్వాడం జరిగింది. ప్రజా సమస్యలు పరిష్కరం కోసం పోరాటంలో ఎన్ని నిర్భాంధలు ఎదురైన ప్రజల పక్షాన నిలబడుతాం అన్నారు కేసులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కేచ్చల రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, అఖిల పక్ష నాయకులు నారటి ప్రసాద్, ముద్దా బిక్షం,నూపా భాస్కర్, సున్నం నాగమణి, ముదిగొండ రాంబాబు, పెటేటి నరసింహ రావు, కిషోర్, లక్ష్మణ్, కొప్పుల రాంబాబు ,సరోజిని, పద్మ, చిట్టిబాబు, భద్రం ,తదితరులు వున్నారు ఈ కేసు లో లాయర్లు దుర్గారావు, మహేష్, సునీల్ లు వాదనలు వినిపించడం జరిగింది.

# పర్యవేక్షకుని పై పాలనాధికారి గుస్సా...

- **-ఎమ్మారై ఏర్పాటు లో జాప్యం పట్ల మండిపడ్డ కలెక్టర్**

**భూపాలపల్లి మార్చి 30 ( డిడి 9వార్త )**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనుల్లో జరుగుతున్న ఆలస్యం నేపథ్యంలో కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు పురోగతిపై రెవెన్యూ, ప్రణాళిక, వైద్య, టిజిఎంఐడిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన పరికరాల కొనుగోలుకు అడ్వాన్స్ మంజూరు చేశామని, పనుల్లో జాప్యం జరిగితే సహించమని హెచ్చరించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేసి, ఏప్రిల్ 8 నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల పురోగతిని ఆర్డీఓ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని



సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, సీపీఓ జవహర్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్ర ప్రసాద్, టిజిఎంఐడిసి ఏఈ రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# కళాకారులే చరిత్ర–సంస్కృతికి వారధులు: వడ్డేపల్లి రాంచందర్

- **రామగుండంలో ఉగాది కళోత్సవాలు, ప్రతిభావంతులకు ఉగాది, నల్లవజ్రం పురస్కారాలు ప్రదానం.**
- **రామగుండం స్టేజ్ మీద కళల జాతర.**

**డీడీ9 వార్త/ రామగుండం మార్చి 31:**

కళాకారులు చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను ముందుతరాలకు అందించే వారధులని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మార్కండేయ కాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉగాది కళోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో విభిన్న రంగాలలో విశేష సేవలందిస్తున్న ప్రతిభావంతులకు ఉగాది, నల్లవజ్రం పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ... కళలు, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. మన ప్రాంతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి కళాకారులు ఉన్నారని, శాస్త్రీయ సంగీతం, నృత్యాలపై ఆసక్తి పెంచేందుకు కళాకారులను, పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.

రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర విశేషమని గుర్తుచేశారు. ప్రజలను చైతన్యపరచడంలో కళాకారుల ఆట, పాట, మాట కీలకమని అన్నారు. ఈ ప్రాంతంలో కళాకారులకు వేదికల కొరత ఉన్నదని, దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌పై ఆధారపడుతున్నారని తెలిపారు. 2004లో కళాభవన్ నిర్మాణానికి పునాది పడినప్పటికీ ఇప్పటివరకు పూర్తి కాలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంకల్పంతో వచ్చే రెండేళ్లలో ఆధునాతన కళాభవన్ నిర్మించి కళాకారులకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా వచ్చాయని తెలిపారు. అదేవిధంగా రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కృషి చేస్తున్నారని, 800 మెగావాట్ల కొత్త పవర్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం లభించిందని చెప్పారు. పరిశ్రమల వల్ల పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు సంకె రాజేష్‌ను అతిథులు అభినందించారు. స్థానికంగా పుట్టి పెరిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఆయన, ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ జిల్లాలకు చెందిన పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు. కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# రోడ్డు ప్రమాదంలో 'బుల్లెట్ రవి' దుర్మరణం..

- **నెల్లిపాక సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం..**
- **భద్రాచలంలో విషాదఛాయలు..**



**భద్రాచలం, మార్చి 30 (డిడి9 వార్త):**

బుల్లెట్ బైక్ రిపేర్ చేయడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, 'బుల్లెట్ రవి'గా సుపరిచితుడైన సీనియర్ మెకానిక్ వొంగోటి రవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా (ఎటపాక మండలం) నెల్లిపాక సమీపంలో జరిగిన ఈ ప్రమాదం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

వివరాల్లోకి వెళ్తే.. భద్రాచలానికి చెందిన రవి దశాబ్దాలుగా బుల్లెట్ బైక్‌ల మరమ్మత్తులో ఆరితేరిన వ్యక్తి. బుల్లెట్ శబ్దాన్ని బట్టే లోపాన్ని కనిపెట్టగల నేర్పరిగా ఆయనకు భద్రాచలం పరిసర ప్రాంతాల్లో మంచి పేరుంది. ఆదివారం పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా ఆయన, నెల్లిపాక సమీపంలో ఎదురు ఎదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని ప్రమాదానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.

బుల్లెట్ రవి మరణవార్త తెలియగానే భద్రాచలంలోని వాహన చోదకులు, ఆయన మిత్రులు మరియు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఎందరో యువకులకు మెకానిక్ పనిలో శిక్షణ ఇచ్చి, అందరితో ఆప్యాయంగా ఉండే రవి ఇక లేరనే వార్తను పట్టణ ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఆయన మృతితో భద్రాచలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రులతో

# భేటీ అయిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి మార్చి 30(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాష్ట్ర మంత్రులను దుద్దిళ్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ వాకాటి శ్రీహరినీ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సమస్యలు మరియు పెండింగ్ పనులపై మంత్రులతో చర్చించారు నియోజకవర్గంలోని రహదారులు తాగునీటి సమస్యలు



వ్యవసాయానికి సంబంధించిన అంశాలు సంక్షేమ పథకాల అమలు వంటి విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం



చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసు



కుంటామని హామీ ఇచ్చారు పాలకుర్తి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు




# ప్రజావాణికి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**భద్రాచలం మార్చ్ 30 ( డిడి9 వార్తా)**

జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు.

సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధి లోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖ మరియు నోటి పుస్తకముల యజమానులకు సంబందించిన అర్జీలు (03) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. నోటి పుస్తకముల యజమానులు పంపిన అర్జీని డీఈవో భద్రాద్రి కొత్తగూడెంనకు చర్యలు చేపట్టడానికి పంపించడం జరిగిందని ఆయన అన్నారు.

ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్తాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి, వైద్య శాఖ, ఎంపీడీవో కార్యాలయంనకు చెందిన అధికారులు పాల్గొన్నారు.





# పర్ణశాలలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి తెప్పోత్సవ కార్యక్రమం

**మార్చ్ 30 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని పవిత్ర గోదావరి నదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరిపించారు. అనంతరం స్వామివారికి తిరువీధి సేవ అనంతరం చోరోత్సవం కార్యక్రమం జరిపించారు. ఇట్టి కార్యక్రమాలకు ముందుగా ఇట్టి ఉత్సవాలు యొక్క విశిష్టతను పండితులు భక్తులకు వివరించి ఉత్సవములు ప్రారంభించినారు. అదేవిధంగా నిత్య హోమం నిత్య పూర్ణాహుతి కార్యక్రమాలు యధావిధిగా సాంప్రదాయ ప్రకారం ఘనంగా నిర్వహించడం అయినది. ఈకార్యక్రమంలో పర్ణశాల ఆలయ ఇంచార్జ్ వాసు ప్రధాన ఆచార్యులు కిరణ్ కుమార్ వెంకటాచార్యులు భరద్వాజ రాజగోపాలాచార్యులు మరియు నరసింహ చార్యులు పాల్గొన్నారు.

DD9 Vaartha

మంగళవారం
31-03-2026



## గోవిందరావుపేట,గ్రామ పంచాయతీ తై బజారు వేలంపాట

**గోవిందరావుపేట మార్చి 30 ( డి డి9 వార్త):**

గోవిందరావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం నాడు తై బజారు వేలంపాట ఇంచార్జ్ ఎంపీడీవో మమత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గ్రామపంచాయతీ వేలంపాటలో తాటి సాంబశివరావు 2 లక్షల 15 వేల రూపాయల వేలంపాట పాడి తై బజారు ని దక్కించుకోవడం జరిగింది.అనంతరం ఇంచార్జ్ ఎంపీడీవో మమత ఆధ్వర్యంలో సాంబశివరావుకి శాల్వా కప్పి సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా జోగ నాయక్, ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్,కార్యదర్శి రబ్బాని వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## పేదలకు సన్నబియ్యం పథకానికి ఏడాది పూర్తి..

- **అసెంబ్లీ సెంట్రల్ హాల్ లో ఏర్పాటు చేసిన " సన్న బియ్యం తో లంచ్" కార్యక్రమం.**

**మణుగూరు.మార్చి 30 (డి డి 9వార్త)**

రాష్ట్రంలోని 3.39 కోట్ల మంది ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో ప్రారంభమైన బృహత్తర పథకం నేటితో ఏడాది పూర్తి చేసుకుంది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, నేడు అసెంబ్లీ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన "సన్న బియ్యం లంచ్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇతర మంత్రివర్గం, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.పేదవాడి కంచంలో నాణ్యమైన ఆహారం ఉండాలనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం నేడు ప్రతి ఇంటికీ చేరుతోంది అని, సన్నబియ్యం పంపిణీతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, పేదలకు పౌష్టికాహారం అందుతోంది అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.



## శుద్ధ ఓటర్ల జాబితా( SIR) ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం

**మార్చ్ 30 డిడి 9 వార్త దుమ్ము-గూడెం**

దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద జిల్లా కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండల ఎమ్మార్వో అధ్యక్షతన జరిగిన సమావేశంలో శుద్ధ ఓటర్ల జాబితా ప్రక్రియపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎమ్ టి మరియు సూపర్వైజర్లు బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గర్భిణులకు వరం: భద్రాద్రి వైద్యరంగంలో నూతన రికార్డు

- **అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి టిఫా స్కాన్ సేవలు**
- **రాష్ట్రంలోనే సరికొత్త మైలురాయిని అధిగమించిన జిల్లా**
- **అశ్వారావుపేట, చర్లలోనూ రేడియాలజిస్టుల నియామకం**
- **దూరప్రాంతాలకు వెళ్లే అవస్థలు తప్పనున్న గిరిజన మహిళలకు ఊరట**

**భద్రాద్రి కొత్తగూడెం, (డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ వైద్యరంగం మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని గర్భిణులకు అత్యాధునిక వైద్య సేవలను చేరువ చేస్తూ, అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో TIFFA (Targeted Imaging for Fetal Anomalies) స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. తద్వారా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులను నియమించి, ఈ స్థాయి సేవలు అందిస్తున్న జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం సరికొత్త రికార్డు సృష్టించింది.

**అడ్డంకులను అధిగమించి..**
**సేవలు విస్తరించి..**

గతంలో భద్రాచలం, ఎల్లందు, పాల్వంచ, మణుగూరు ఆసుపత్రుల్లో ఈ సేవలు ఉన్నప్పటికీ, అశ్వారావుపేట, చర్ల వంటి మారుమూల ప్రాంతాల్లో రేడియాలజిస్టుల కొరత తీవ్రంగా ఉండేది. గిరిజన ప్రాంతాల్లో రేడియాలజిస్టులను నియమించడం సవాలుతో కూడుకున్న పని అయినప్పటికీ, జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక చొరవతో ఈ లోటును భర్తీ చేశారు.గత కలెక్టర్ జితేష్‌పాటిల్,డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు కృషితో ఇప్పటికే యంత్రాలు సిద్ధంగా ఉండగా, తాజాగా నియామకాలు పూర్తి కావడంతో జిల్లాలోని ఆరు



ప్రధాన ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి రేడియాలజీ సేవలు గర్భిణులకు అందుబాటులోకి వచ్చాయి.

**శిశువు ఆరోగ్యానికి రక్షణ కవచం**

గర్భంలోని శిశువు అవయవాల అభివృద్ధిని అత్యంత నిశితంగా పరిశీలించేందుకు TIFFA స్కాన్ ఎంతో కీలకం. పుట్టుకతో వచ్చే లోపాలను ముందుగానే గుర్తించడం ద్వారా తల్లి, బిడ్డల భద్రతకు అవసరమైన వైద్య నిర్ణయాలను సకాలంలో తీసుకునే అవకాశం కలుగుతుంది. గతంలో ఈ స్కాన్ కోసం గర్భిణులు వందల కిలోమీటర్లు ప్రయాణించి ప్రైవేట్ సెంటర్లకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు సొంత ప్రాంతాల్లోనే ఈ సేవలు ఉచితంగా లభిస్తుండటంతో పేద, గిరిజన మహిళలకు ఆర్థిక భారంతో పాటు ప్రయాణ కష్టాలు కూడా తప్పాయి. "జిల్లా యంత్రాంగం సమన్వయంతో క్లిష్టమైన ప్రాంతాల్లోనూ రేడియాలజిస్టులను నియమించగలిగాం. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెంచడమే మా లక్ష్యం. గిరిజన ప్రాంత గర్భిణులకు ఇది ఒక గొప్ప వరం. డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు





## ప్రజా సేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు

- **ప్రజల భద్రత కోసం పోలీసుల ప్రత్యేక చొరవ**
- **పసరలో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం**
- **500 మందికి సేవలు,**
- **300 మందికి కళ్ల అద్దాలు పంపిణీ**
- **ములుగు డీఎస్పీ కిషోర్**

**గోవిందరావుపేట, మార్చి 30( డి డి 9 వార్త)**

పసర గ్రామంలో సోమవారం. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న "అరివ్ ఆలీవ్" ప్రోగ్రామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కిషోర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది.

పసరలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారంతో. ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు, వాహన యజమానులు, యువత, వృద్ధులు, గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు శస్త్రచికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి కిషోర్. పసర సిఐ దయాకర్, ఎస్ ఐ తాజుద్దీన్ లు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది, వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా, ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్. సి ఐ. దయాకర్. ఎస్ ఐ లు తాజుద్దీన్. కమలాకర్. జగదీష్. పిఎస్ఐలు. ఆంజనేయులు. సతీష్. శరత్. సిబ్బంది.స్థానిక సర్పంచ్ భూక్య సుమలత,ఉప సర్పంచ్ సంజన రెడ్డి, వైద్యులు కల్పన . శ్రీజ. వైద్య సిబ్బంది. పోలీస్ సిబ్బంది డ్రైవర్ లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి,సంధ్యారెడ్డికి కాకతీయ వాకర్స్ సంఘం ఘన సన్మానం

**గోవిందరావుపేట, మార్చి 30( డిడి 9 వార్త)**

పసర గ్రామానికి చెందిన రెడ్డి సంధ్యారెడ్డికి కాకతీయ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో "శివంగి ఆత్మీయ పురస్కారం" అందుకున్న సందర్భంగా సంఘం సభ్యులు ఆమెను అభినందించారు. సోమవారం ఉదయం నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో సంఘం సభ్యులు రెడ్డి సంధ్యారెడ్డిని శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా



సత్కరించారు. ఆమె సమాజ సేవా కార్యక్రమాలు, మహిళల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు మాట్లాడుతూ, వివిధ రంగాల్లో మహిళలు ముందుకు రావడానికి రెడ్డి సంధ్యారెడ్డి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి, అనిశెట్టి రామకృష్ణ, పాపిరెడ్డి, డా. కుమారస్వామి, బొమ్మ గాని శ్రీనివాస్, భూక్యా బాబురావు, శ్రీనివాస్, లకవత్ చందూలాల్, ఇరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీ టు వి పి ఆర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ప్రాజెక్టు లో
# కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువు..?

- రక్షణ సూత్రాలు ఎక్కడ...?
- నిద్రావస్థలో ఏరియా సింగరేణి అధికారులు...
- టైర్ హేండిల్ తో చేయాల్సిన పనులను కార్మికులతో ఎలా చేయిస్తారు...?
- డిప్యూటీ డైరెక్టర్ మైన్ సేఫ్టీ (డిడిఎంఎస్) మైనింగ్ మెకానికల్, సీఎన్ ఎండి సార్ జర దేకోజీ...!
- సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి..





**మణుగూరు.మార్చి 30 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు ఏరియా సింగరేణి ఓసి 2 వి పి ఆర్ దుర్గ (డి ఐ ఎం పి ఎల్) ఓబి కంపెనీలో పనిచేస్తున్న ప్రవేట్ కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ సూత్రాలు కరువైనాయని మణుగూరు గ్రామ నివాసి సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఓసి టు వి పి ఆర్ దుర్గ (డీ ఐ ఎం పి ఎల్) కంపెనీ లో ఆదివారం మొదటి షిఫ్ట్ లో 740 ఆర్ ఎల్ లో 196 నంబర్ గల స్కానియా డంపర్ లోడుతో బ్రేక్ డౌన్ అవ్వగా సెకండ్ షిఫ్ట్ బ్లాస్టింగ్ తరువాత దుర్ఘటన చోటు చేసుకుంది. ఆగిపోయిన స్కానియా డంపర్ టైర్ విప్పే క్రమంలో ప్రమాదవశాత్తు టైర్ పేలిన సంఘటనలో బీహార్ కు చెందిన టైర్ ఫిట్టర్ మహమ్మద్ సర్ఫరాజ్ (40) సంవత్సరాలు తీవ్రంగా గాయపడగా సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని పరీక్షించిన వైద్యులు సర్ఫరాజు చనిపోయినట్లుగా ధ్రువీకరించారు, సాయిలాల్ యాదవ్ (50) సంవత్సరాలు, జగదీష్ కుష్వాల్ (50) సంవత్సరాలు, మంతు కుమార్ (30) సంవత్సరాలు, మహమ్మద్ తాజ్ అన్వర్ (20) లు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన సాయిలాల్ యాదవ్ ను మెరుగైన వైద్యంకోసం కొత్తగూడెం తరలించారు. నాసిరకమైన చైనా టైర్లు వాడడం వల్లనే ఈ ప్రమాదం చోటుచేసుకుంది అని, డంపర్ టైర్లు తీయడానికి ఫోర్క్ లిఫ్టర్ మిషన్ సహాయంతో ఊడదీయాల్సిన టైర్లని కార్మికులను పెట్టి తీయడం వల్లనే ఈ ప్రమాదము చోటు చేసుకుంది అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ఏరియా అధికారులు సేఫ్టీ అధికారికి రెండుసార్లు ట్రాన్స్ఫర్ అయినా కూడా బదిలీ చేయకుండా ఇక్కడ ఉంచడానికి గల కారణాలు ఏమిటి...? ఈ అధికారి మణుగూరు ఏరియాలో 20 సంవత్సరాలు పైగా పనిచేస్తూ పాతుకుపోయారని లాంగ్ స్టాండ్ ఉంచిన అధికారులను వెంటనే బదిలీ చేస్తే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని కార్మిక సంఘాల నేతలు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేఫ్టీ ఓర్మెన్ రూములకే అంకితమైపోయి మైన్ లో ఎలాంటి పర్యవేక్షణ చెయ్యకుండా ఆఫీసుకే అంకితమై ప్రవేట్ ఓబి కంపెనీలు ఇచ్చే బహుమతులను స్వీకరిస్తూ.. వారి డ్యూటీలు మర్చిపోయారని, వాహనాలకు సరైన ఫిట్నెస్ లేక నిరంతరం ఏదో ఒక ప్రదేశంలో స్కానియా డంపర్లు ఆగిపోయి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని,ఇట్టి విషయాన్ని త్వరలోనే డిప్యూటీ మైనింగ్ సేఫ్టీ డి ఎం ఎస్ హైదరాబాద్ వారికి సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఓబి కంపెనీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన తెలియజేశారు.



## గంజాయి స్మగ్లర్‌పై
# పీడీ యాక్ట్ నమోదు

- చర్లపల్లి జైలుకు సారపాక నిందితుడు మున్వర్ తరలింపు
- ఏడాది పాటు నిర్బంధానికి అడ్వైజరీ బోర్డు ఆమోదం

**బూర్గంపాడు, మార్చి 30 డిడి9 వార్త:**

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితుడిపై బూర్గంపాడు పోలీసులు పీడీ యాక్ట్ (PIT NDPS) నమోదు చేశారు. సారపాక గ్రామానికి చెందిన షేక్ మున్వర్‌పై గత రెండేళ్లుగా ఐదు కేసులు నమోదవడంతో, పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కఠిన చర్యలు తీసుకున్నారు.

**వరుస నేరాలు.. భారీగా గంజాయి స్వాధీనం**

షేక్ మున్వర్ 2024 నుండి 2025 మధ్య కాలంలో బూర్గంపాడు, లక్ష్మీదేవిపల్లి, ఏడుళ్ల బయ్యారంతో పాటు హైదరాబాద్‌లోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడ్డాడు. ఈ ఐదు కేసుల్లో నిందితుడి నుంచి మొత్తం 287 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చివరిగా 2025 ఏప్రిల్‌లో 98 కేజీల గంజాయితో దొరికిన నేపథ్యంలో, నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని పాల్వంచ డీఎస్పీ ఆర్.సతీష్ కుమార్ సూచనలతో సీఐ కె.సతీష్ ప్రతిపాదించారు.

**అడ్వైజరీ బోర్డు ఆమోదంతో జైలుకు..**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో పంపిన ఆధారాలను పరిశీలించిన సీఐడీ అడిషనల్ డీజీపి చారు సిన్హా, ఫిబ్రవరి 16న డిటెన్షన్ ఆర్డర్ జారీ చేశారు. అనంతరం ఫిబ్రవరి 18న నిందితుడిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు. కాగా, ఈనెల 17న సమావేశమైన అడ్వైజరీ బోర్డు (సలహా మండలి), నిందితుడిపై ఉన్న సాంకేతిక, భౌతిక ఆధారాలను పరిశీలించి పీడీ యాక్ట్‌ను సమర్థిస్తూ.. ఏడాది కాలం పాటు జైల్లోనే నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

**ఆస్తుల జప్తుకూ వెనకాడం: సీఐ సతీష్**

"ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే గంజాయి రవాణా చేస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు" అని సీఐ సతీష్ హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా కోర్టు ఉత్తర్వులతో జప్తు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# అశ్వారావుపేటకు కొడంగల్ రైతుల అధ్యయన యాత్ర!

- సీఎం రేవంత్ రెడ్డి విజన్‌లో భాగంగా ఆయిల్ పామ్‌కు ప్రోత్సాహం
- మంత్రి తుమ్మల ఆదేశాలతో అవగాహన యాత్ర

**అశ్వరావుపేట:మార్చి 30(డిడి 9 వార్త)**

రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నియోజకవర్గం కొడంగల్‌లో భారీ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణం ఆకాంక్షలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ క్రమంలో కొడంగల్ నియోజకవర్గ రైతులను అశ్వారావుపేటకు అధ్యయన యాత్రకు తీసుకెళ్లారు.ఇప్పటికే ఆయిల్ పామ్ సాగులో ముందంజలో ఉన్న ఆ ప్రాంతంలో రైతులు సాగు విధానాలు,పంట నిర్వహణ,దిగుబడులపై అవగాహన పొందారు. కొడంగల్ నియోజకవర్గంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రైతుల ఆదాయం పెంపు, పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి కాడ చైర్మన్ (కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ) వెంకట్ రెడ్డి ఆయిల్ ఫెడ్ OSD A. కిరణ్ కుమార్ఆ యిల్ ఫెడ్ OPD మేనేజర్ ప్రవీణ్ రెడ్డి జిల్లా మేనేజర్ శంకర్పాల్లోని రైతులకు సూచనలు అందించారు. కొడంగల్,నారాయణపేట ప్రాంత రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొడంగల్‌లో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ స్థాపనతో రైతులకు కొత్త అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు.





# రోడ్డు భద్రతా నియమాలు పాటించండి ప్రమాదాలను నివారించండి

- రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి:వైరా ఏసీపీ

**బోనకల్,మార్చి30,(డీడీ9 వార్త):**

ప్రజల సహకారం రోడ్డు భద్రతలో కీలకమని వైరా ఏసీపీసారంగపాణి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" ప్రత్యేక కార్యక్రమం ద్వారా"సురక్షితంగా గమ్యం చేరడం" "ప్రాణాలతో ఉండటం" అనే లక్ష్యంతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు,హెల్మెట్ ,సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై బోనకల్ పోలీస్ స్టేషన్ లో సర్పంచులు,వైస్ సర్పంచులు,స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులు తీసుకునే జాగ్రత్తలు సురక్షితమైన గమ్యానికి రక్ష అని అన్నారు.

కార్యక్రమంలో మధిర రూరల్ సిఐ మధు,ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.





# తాడ్వాయి సమీపంలో రోడ్డుపై పడిన చెట్లు...

- ఆకాల వర్షం, గాలిదుమారంతో అడవంతా అతలాకుతలం...
- హరితా హోటల్ వద్ద రహదారి బ్లాక్...
- గంటన్నర పాటు నిలిచిపోయిన వాహనాలు...
- సమాచారం అందుకున్న తాడ్వాయి పోలీసులు...
- ఎస్సై జగదీష్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు...
- జేసీబీతో చెట్లు తొలగించిన సిబ్బంది...
- ట్రాఫిక్‌ను పునరుద్ధరించిన పోలీసులు...
- ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు...
- పోలీసుల సేవలను ప్రశంసిస్తున్న ప్రజలు...

**ఏటూరునాగారం క్రైమ్, మార్చి 30, (డీడీ9 వార్త )**

ఉన్నట్టుండి కురిసిన ఆకాల వర్షం, గాలిదుమారం కారణంగా తాడ్వాయి మండలంలో భారీ నష్టం చోటుచేసుకుంది. అడవంతా అతలాకుతలం కాగా, రహదారులపై చెట్లు విరిగి పడటంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

తాడ్వాయి నుంచి ఏటూరునాగారం వెళ్లే మార్గంలో, ముఖ్యంగా హరితా హోటల్ సమీపంలో పెద్ద చెట్లు రోడ్డుపై పడటంతో సుమారు గంటన్నర పాటు వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్సై జగదీష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం జేసీబీ యంత్రంతో రోడ్డుపై పడిన చెట్లను తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. రోడ్డుపై ఎక్కడ చెట్లు విరిగిపడినా వెంటనే స్పందిస్తూ, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదే సమయంలో తాడ్వాయి, పస్రా, మేడారం మార్గాల్లో కూడా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. పస్రా ఎస్సై తాజొద్దీన్, సీఐ దయాకర్ ఆధ్వర్యంలో కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసుల సేవలను ప్రయాణికులు ప్రశంసిస్తున్నారు.

# సేజ్ హై స్కూల్‌లో సమ్మర్ క్రికెట్ కోచింగ్

**జనగామ, మార్చి30(డిడి 9వార్త )**

విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు జనగామలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ శిబిరాలు ప్రారంభం కానున్నాయి. స్థానిక సేజ్ హై స్కూల్ (సీబీఎస్ఈ)లో శ్రీధర్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 1 నుంచి కోచింగ్ ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌తో పాటు ఫిట్‌నెస్‌పై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. క్రికెట్‌లో ఆసక్తి ఉన్న యువతకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. నమోదు కోసం మరియు మరిన్ని వివరాలు కోసం 9703552362 నెంబర్ కీ సప్రదించగలరు



## మెడికల్ బోర్డును నిర్వహించి కె సి ఆర్ కారుణ్య

# నియామకాలను కొనసాగించాలి..

- స్థానిక జి ఎం కార్యాలయం ముందు నల్లజెండాలతో నిరసన..
- SO 2 జి ఎం కు వినతిపత్రం అందజేసిన టి బి జి కె ఎస్ నాయకులు.




**మణుగూరు.మార్చి 30 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. అసెంబ్లీ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కారుణ్య నియామకాల పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ.. ఏడాది కాలంగా మెడికల్ బోర్డ్ కోసం ఎదురుచూస్తున్న సుమారు 2 వేల మంది కార్మికుల సమస్య పరిష్కారం, విజిలెన్స్ మరియు మారుపేర్లు తో కూడిన తదితర సమస్యల పరిష్కారం కోరుతూ టి బి జి కె యస్ దశల వారి ఉద్యమం చేపట్టింది శనివారం నాడు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్‌మెంట్ లపై నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేపట్టిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సోమవారం నాడు స్థానిక జి యం కార్యాలయం ముందు టి బి జి కె యస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో కార్మిక వర్గం నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి లో నెలకొని ఉన్న పలురకాల సమస్యలను పరిష్కరించాలని వారంతా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలిస్తే సింగరేణి సంస్థ లో ఉద్యోగ అవకాశాలు పెంచి కొత్త గనులు ప్రారంభిస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను ఉడగొట్టేందుకు కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని గుట్టు చప్పుడు కాకుండా గుర్తింపు , ప్రాతినిధ్య కార్మిక సంఘాలు వత్తాసు పలుకుతున్నాయని ఆయన ఆరోపించారు .ఏ ఐ టి యు సి, ఐ ఎన్ టి యు సి లు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఆయన విమర్శించారు.కేసీఆర్ సాధించిన కారుణ్య నియామకాలకు మంగళం పాడాలని చూస్తున్న వారి కుట్రలను కార్మికులు ఐక్యంగా ఉండి తిప్పి కొట్టాలని, కార్మిక వర్గం కలిసి కట్టుగా పోరాటం చేయాలని ఆయన తెలియచేశారు.ఏడాది కాలంగా మెడికల్ బోర్డ్ కోసం ఎదురుచూస్తున్న సుమారు రెండు వేలమంది కార్మికులకు న్యాయం జరగాలని ఆయన తెలియచేశారు. విజిలెన్స్ మరియు మారుపేర్లు సమస్యలు పరిష్కరించాలని కోరారు. జూలై, నవంబర్ నెలలో అర్హత కలిగి అన్ ఫిట్ చేయని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డ్ నిర్వహించాలని తెలిపారు. మణుగూరు ఏరియాలో ఉపరితల విభాగంలో ఖాళీగా ఉన్న జనరల్ అసిస్టెంట్ ఖాళీలను కొండాపురం అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ కార్మికులతో మాత్రమే భర్తీ చేయాలని తెలిపారు. ఏరియాలో యస్ సి, యస్ టి టైంరేటెడ్ బ్యాక్ లాగ్ పోస్ట్ లు పెండింగ్ లో ఉన్నాయని అర్హులుగా ఉన్న జనరల్ అసిస్టెంట్ లను గుర్తించి వాటిని భర్తీ చేయాలని తెలిపారు. ఉపరితల ఫిట్టర్ ఎలక్ట్రీషియన్ ఖాళీలను కొండాపురం అండర్ గ్రౌండ్ కార్మికులతో భర్తీ చేయడానికి సర్క్యులర్ విడుదల చేయాలని తెలిపారు. టి బి జి కె యస్ కేంద్ర నాయకత్వం ఇచ్చిన కార్మికవర్గ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని స్థానిక యస్ ఓ టు జి యం శ్రీనివాసచారి కి అందించి పరిష్కారం కోసం తోడ్పాటు అందించాలని తెలిపారు.సంస్థ ప్రగతి,కార్మిక సంక్షేమం, హక్కుల సాధన పరిరక్షణ కోసం టి బి జి కె యస్ ఎలాంటి పిలుపు ఇచ్చిన కార్మిక వర్గం సిద్ధంగా ఉండి టి బి జి కె యస్ కు మద్దతుగా నిలవాలని కార్మిక పక్షాన నిలిచి టి బి జి కె యస్ పోరాటాలు చేస్తుందని సంస్థ ప్రగతి కార్మిక సంక్షేమమే ధ్యేయంగా టి బి జి కె యస్ పని చేస్తుందని ఈ సందర్భంగా నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, ఇజ్రాయెల్,మస్తాన్, సుద్దాల సంపత్ కుమార్, , పి కె నాగరాజు, కమటం పరమేష్,గూగులోత్ రమేష్ నాయక్, చిరుత వెంకటేశ్వర్లు, కోన వెంకటేష్, వినయ్ కుమార్, అజ్మీరా అశోక్ కుమార్, కటారి ప్రసాద్, సర్వే నరేష్, రాజేందర్, బీరయ్య, నాగేశ్వరరావు, సర్వే సాయి, వెంకటేశ్వర్లు, సర్వే రమేష్ , మెదరీ మహేష్, పేర్ల శ్రీను, సజీత్ కుమార్ పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- నమ్మకంతో వచ్చే గిరిజనులకు న్యాయం చేయాలి
- సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి



**భద్రాచలం టౌన్ మార్చ్ 30 ( డిడి9 వార్తా )**

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాలనుండి ఆదివాసి గిరిజన కుటుంబాలు ఎంతో నమ్మకముతో తమ సమస్యలను విన్నవించుకోవడానికి గిరిజన దర్బార్లో దరఖాస్తులు చేసుకుంటారని, ఆదివాసి గిరిజన కుటుంబాలకు సంబంధిత యూనిట్ అధికారులు వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు,జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎం పోస్టులు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, మరియు కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. సత్తుపల్లి మండలం వియ్యంబంజర గ్రామానికి చెందిన లక్ష్మీ ఎల్ టి ఆర్ కు సంబంధించిన భూసమస్య పరిష్కరించుట కొరకు, చర్ల మండలం కు చెందిన సామ్రాజ్యం మరియు ఇసుక సొసైటీ మహిళలు సొసైటీ సంబంధించిన సమస్యలు పరిష్కరించుట కొరకు, సింగరేణి మండలం రేలకాయలపల్లి గ్రామానికి చెందిన రమ్య ఏకలవ్య పాఠశాల నిర్మాణంలో తమ భూమి పోయినందుకు ఉపాధి కల్పించుట కొరకు, ఇల్లందు మండలంకు గ్రామానికి చెందిన అనసూయ పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు, దుమ్ముగూడెం మండలం మహాదేవపూర్ గ్రామానికి చెందిన బాబురావు తమ పొలంలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, గుండాల మండలం ముత్తాపురం గ్రామానికి చెందిన వెంకన్న ఆశ్రమ పాఠశాలలో వాచ్మెన్ పోస్ట్ ఇప్పించుట కొరకు, పాల్వంచ మండలంకు చెందిన రాంబాబు జీవనోపాధి పెంపొందించుకోవడానికి ట్రైకార్ ద్వారా బొలోరో వాహనం ఇప్పించుట కొరకు, మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన వరలక్ష్మి బ్యాంకు ద్వారా కిరాణా షాప్ పెట్టుకోవడానికి రుణం ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి ,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడీఎంహెచ్వో సైదులు,రాంబాబు,డి టి ఆర్ ఓ ఎఫ్ లక్ష్మీనారాయణ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎల్ టి ఆర్ డిటి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడియం హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య, హౌసింగ్ ఏఈ హేమంత్ వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది వెంకటేశ్వర్లు, హరిత, పాల్గొన్నారు.